సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 17 మే 2024
పేజీలు 8

### కర్నూల్‌లో ఘనంగా

# టీజీవీ పుట్టినరోజు వేడుకలు



టీజీ.వెంకటేష్‌ని గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

- భారీగా తరలి వచ్చిన అభిమానులు
- పూలమాలలతో ముంచెత్తిన అభిమానం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలను కర్నూల్ నగరంలో ఘనంగా నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని సంకల్ బాగ్ లో ఉన్న ఆయన నివాసంతోపాటు హొటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్‌లో ఉన్న ఆయన కార్యాలయం అభిమానులతో క్రిక్కిరిసిపోయింది. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పుట్టిన రోజు నేపథ్యంలో నగరంలోని మిగతా 2లో



రామతీర్థం ఓవర్‌హెడ్ ట్యాంకు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** వర్షాకాలం రాక మునుపే జిల్లాలో అతిసార జడలు విప్పింది. రెండు రోజుల క్రితం కురిసిన వర్షం ప్రభావం రెండు గ్రామాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. జిల్లాలోని బండిఆత్మకూరు మండలం యర్రగుంట్ల, బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామాల్లో అతిసార ప్రబలింది.రెండు గ్రామాల్లో త్రాగునీరు కలుషితం కావడంతో 40 మంది అతిసార బారిన పడ్డారు. వివరాల్లోకి వెళ్లితే..బండిఆత్మకూరు మండలం యర్రగుంట్ల గ్రామంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయానికి సుమారు 20 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. యర్రగుంట్ల గ్రామంలో సుమారు 2500 మంది జనాభా నివాసం ఉంటున్నారు. మిగతా 2లో





అతిసార సోకిన వారు చికిత్స పొందుతున్న దృశ్యాలు

## జడలు విప్పిన

# అతిసార

- నంద్యాల జిల్లాలో రెండు గ్రామాల్లో ప్రబలిన అతిసార
- కలుషిత త్రాగునీటి ప్రభావం-రెండు గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం
- వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ క్యాంపులు
- నంద్యాల ఆసుపత్రికి బాధితుల తరలింపు
- ఎర్రగుంట్లలో మినరల్ వాటర్ ప్లాంట్ కలుషితం?
- రామతీర్థంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నీరు కలుషితం



రామతీర్థం గ్రామంలో పడేకేసిన పారిశుద్ధ్యం

# ఎవరికి లాభం..ఎవరికి నష్టం

- జిల్లాలో భిన్నంగా వ్యవహరించిన ఓటర్లు
- బనగానపల్లె, డోన్‌లో పెరిగిన ఓట్ల శాతం
- శ్రీశైలం, పాణ్యంలో స్వల్పంగా పెరిగిన ఓట్ల శాతం
- నంద్యాల, నందికొట్కూరులలో తగ్గిన ఓటింగ్ శాతం
- ఆళ్లగడ్డలో స్వల్పంగా తగ్గిన ఓటింగ్ శాతం

2లో

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అధికారిక లెక్కలు వచ్చేశాయి. జిల్లాలో ఓటర్లు భిన్నంగా వ్యవహరించారు. జిల్లాలోని నంద్యాల, శ్రీశైలం, నందికొట్కూరు, ఆళ్ళగడ్డ, బనగానపల్లె, పాణ్యం, డోన్ నియోజకవర్గాల్లో ఓటరు నాడీ అంతు చిక్కడం లేదు. గత 2014 , 2019 ఎన్నికలతో పోలిస్తే 2024లో నాలుగు నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పెరుగగా మూడు నియోజకవర్గాల్లో ఓట్ల శాతం తగ్గింది. 2014 ఎన్నికలతో పోలిస్తే 2019లో ఆరు నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పెరుగగా, ఒక్క నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తగ్గింది. గడచిన మూడు ఎన్నికల్లో ఓటరు వ్యవహరించిన తీరుపై సర్వత్రా ఉత్కంఠతను రేపుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

# రాష్ట్రంలో టీడీపీ అధికారాన్ని చేపట్టబోతోంది

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కె.యి. కృష్ణమూర్తి**



సమావేశంలో మాట్లాడుతున్న కేఈ కృష్ణమూర్తి టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయం సాధించి అధికారాన్ని చేపట్టబోతోందని మాజీ ఉపముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కేఈ కృష్ణమూర్తి వెల్లడించారు. గురువారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మిగతా 2లో

### నిత్యం పోలీస్ పహారాలో

## స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత



7లో

సీసీ టీవీలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి

### 24 గంటలు స్ట్రాంగ్ రూంల వద్ద

## పటిష్టమైన భద్రత ఉండాలి



2లో

పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

సూర్య



# కర్నూల్ లో ఘనంగా టీజీవీ పుట్టినరోజు వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



ఆయన నివాసం వద్ద గురువారం తెల్లవారుజాము నుంచి అభిమానుల సందడి మొదలైంది. టీ.జీ వెంకటేష్ పుట్టినరోజును పురస్కరించుకొని రాజకీయ ప్రముఖులు, ఆయన అభిమానులు, నగర ప్రముఖులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన సంఘాల ప్రతినిధులు, టిజీవీ గ్రూప్ సంస్థల ఉద్యోగులు సిబ్బంది అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆయనకు భారీ పూలమాలను వేసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బర్త్డే కేకులను కట్ చేశారు. కర్నూల్ నగరంతో పాటు ఉభయ తెలుగురాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచిపలువురు ప్రముఖులు తరలివచ్చి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ దంపతులను వేద పండితులు ఆశీర్వదించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారిని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ఆప్యాయంగా పలకరించి అభినందించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కర్నూల్ నగరంలో కులమతాలు రాజకీయాలకు అతీతంగా టీజీవి కుటుంబం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. కర్నూలు నగరంలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ వల్లే జరిగిందని తెలిపారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పెట్టుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆ భగవంతుని ఆశీస్సులతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# జడలు విప్పిన అతిసార

(మొదటి పేజీ తరువాయి)



అతిసార సోకిన వారిని పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్ఓ వెంకట రమణ

అయితే గత రెండు రోజుల నుంచి గ్రామంలోని ప్రజలకు వాంతులు, విరోచనాలు అవుతున్నాయి. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రితోపాటు వివిద ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స చేయించుకుంటున్నారు. జిల్లా వైద్యాధికారి డా.వెంకట రమణ ఆధ్వర్యంలో బండిఆత్మకూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు డా.భావన, డా.సవిత శిబిరానికి వ చ్చిన రోగులకు వైద్య సేవలు అందించారు. అంతేకాక అతిసారా వ్యాధి ప్రబలడానికి కారణమైన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ డిఈతో పాటు ఏఈ లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామానికి సరఫరా అవుతున్న నీటిని సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపారు. ఏదేమైనా కలుషిత నీటి సరఫరాను అరికట్టి గ్రామ ంలో అతిసారా వ్యాధి పూర్తిగా తగ్గే దాకా వైద్య శిబిరాన్ని కొనసాగించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. వాంతులు, వీరేచనాలు కావడంతో కొందరు ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళగా మరి కొందరు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చేరారు. బనగానపల్లె మండలం పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామతీర్థం గ్రామంలో సుమారు 30 మందికి పైగా అతిసార కు గురయ్యారు. కొందరు బనగానపల్లెకు వెళ్ళగా మరి కొందరు నంద్యాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి వచ్చి చేరారు. యర్రగుంట్లలో పారిశుద్యం పడకేయ్యడమే కలుషిత నీటికి కారణమని బాధితులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షంతో బిసి కాలనీలో త్రాగునీటి సరఫరా కలుషితమైందని ఆరోపిస్తున్నారు. రామతీర్థంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నీటి నుంచి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నారు. అక్కడ త్రాగునీరు కలుషితం కావడంతో అతిసార బారిన పడ్డారు. గురువారం ఉదయం సమాచారం బయటకు రావడంతో వైద్య ఆరోగ్యశాఖ స్పందించింది. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రెండు గ్రామాల్లో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశాయి. జిల్లా డిఎం అండ్ హెచ్ఓ వెంకట రమణ రెండు గ్రామాలను సందర్శించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాల్లో పర్యటించారు. త్రాగునీరు కలుషితంపై ప్రాథమిక నివేదికలు జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. ముందుగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. స్వల్ప అస్వస్థతకు గురైన బాధితులు హెల్త్ క్యాంపులలో సెలైన్ బాటిళ్ళను ఎక్కించుకొని ఇంటికి వెళ్లిపోయారు. అతిసార ప్రభావం తీవ్రంగా ఉన్న బాధితులు సుమారు 35 మంది నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు గ్రామాల్లో త్రాగునీటి కలుషితం ఒకవైపు, పారిశుద్యం పడకెయ్యడం మరో వైపుగా కనిపిస్తుంది. యర్రగుంట్లలో వారం క్రితం బోరు చెడిపోయినట్లు చెబుతున్నారు. ప్రత్యమ్నాయంగా సమీప కాలనీలతోపాటు మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి త్రాగునీటిని తెచ్చుకుంటున్నట్లు చెబుతున్నారు. రామతీర్థంలో పారిశుద్య ప్రభావమే తీవ్రంగా ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నంద్యాల ఆసుపత్రిలో బాధితులకు వైద్య సేవలను అందిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో బాధితులను డిఎం అండ్ హెచ్ఓ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక నివేదిక వచ్చిన తర్వాత జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షకులకు ప్రత్యేక అభినందనలు

**-ఆళ్లగడ్డ మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ నాయబ్ రసూల్**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 13న జరిగిన సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటుకు సంబంధించి ఉత్సాహంతో పోలింగ్‌లో పాల్గొని భారీగా ఓటు హక్కు వినియోగించుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజాస్వామ్య పరిరక్షకులకు ఆళ్లగడ్డ మున్సిపార్టీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2,32,676 మంది ఓటర్లు ఉండగా 1,95,558 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఓటర్ల చైతన్యం స్పష్టమైనదన్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఓటు హక్కును వినియోగించుకునేందుకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రాత్రి పదిగంటల వరకు పోలింగ్ కొనసాగి 84.06 శాతానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతం గా సాగేందుకు సహకరించిన ఓటరు మహాశయులకు, వైయస్ఆర్ పార్టీనాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మండుటెండను లెక్కచేయకుండ పోలింగ్ ప్రక్రియ ప్రారంభాని కి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ప్రజాతీర్పును ఇచ్చేందుకు ఓటర్లు సిద్ధం కావడం ఒక ప్రత్యేకత అన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ చూపిన పోలీసు అధికారులు, పోలింగ్ అధికారులకు ఎపి జలవనరులశాఖగౌరవనల హోదారు గంగుల ప్రభాకరరెడ్డి, ఆళ్లగడ్డ ఎంఎల్ ఏ ఆళ్లగడ్డ అసెంబ్లీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగులబ్రిజేంద్రారెడ్డిల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేండ్ల పాటు అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజాతీర్పు అనుకూలంగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈఎన్నికల్లో ప్రజలుఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గంగులబ్రిజేంద్రారెడ్డిని ఆశీర్వదించడంతో పాటు మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించడంతో తిరిగి ముఖ్యమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఓటర్లు ఇదేస్ఫూర్తితోఓటుహక్కును వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.

# ఎవరికి లాభం .. ఎవరికి నష్టం

(మొదటి పేజీ తరువాయి)



ఓట్లు వేయడానికి వచ్చిన మహిళలు,పురుషులు (ఫైల్‌ఫోటో)

నంద్యాల పార్లమెంట్ పరిధిలో 17,21,013 ఓటర్లు ఉన్నారు. 13,87,367 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నంద్యాల జిల్లాలో నందికొట్కూరులో అత్యధిక ఓటు శాతం నమోదు కాగా, నంద్యాలలో అత్యల్ప ఓటు శాతం నమోదైంది. 2019లో నందికొట్కూరులో అత్యధిక ఓటు శాతం నమోదు కాగా, పాణ్యంలో అత్యల్ప ఓటు శాతం నమోదైంది. 2014లో బనగానపల్లెలో అత్యధిక ఓటు శాతం నమోదు కాగా, నంద్యాలలో అత్యల్ప ఓటు శాతం నమోదైంది. 2024 ఎన్నికల్లో, 2019 ఎన్నికలతో పోలిస్తే బనగానపల్లెలో 4.04, డోన్‌లో 3.87 ఓట్ల శాతం పెరిగింది. శ్రీశైలంలో 0.45, పాణ్యంలో 0.03 అత్యల్ప ఓటు శాతం పెరిగింది. నందికొట్కూరులో 2.19, నంద్యాలలో 1.9 ఓట్ల శాతం పెరిగింది. ఆళ్ళగడ్డలో 0.25 అత్యల్ప ఓట్ల శాతం పెరిగింది. నంద్యాల పార్లమెంట్‌లో పురుషులు 8,41,713 మంది ఉండగా 6,85,790 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 8,78,968 మంది ఓటర్లు ఉండగా 7,01,403 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులతో పోలిస్తే మహిళలు తక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 1,77,564 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. పురుషులు 1,55,923 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. పోలింగ్ రోజున పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారని అందరూ భావించారు. అధికారిక లెక్కలను పరిశీలిస్తే మహిళలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌కు దూరంగా ఉన్నారని అర్థం అవుతుంది. మహిళల ఓటింగ్ శాతం తగ్గితే ఆ ప్రభావం ఎవరిపై చూపుతుందోనని పోటీలోని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక గుర్తింపును ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మహిళలను భాగస్వామ్యం చేసిన విషయం పాఠకులకు విధితమే. పోలింగ్‌ను పరిశీలిస్తే మహిళల ఓటింగ్ శాతం అధికార పార్టీ ఊహించిన దానికన్నా తక్కువగా నమోదు కావడం అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తుంది. ప్రతిపక్ష పార్టీ దీనిని తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది.

# రాష్ట్రంలో టీడీపీ అధికారాన్ని చేపట్టబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, లీగల్‌సెల్ అధ్యక్ష, కార్యదర్శులు కేఈ జగదీష్, ఎల్‌వి.ప్రసాద్‌లతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ 2019లో మోసపూరిత వాగ్దానాలతో అధికారాన్ని చేపట్టిన జగన్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై విసుగు చెందిన ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చాలన్న ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నాగరాజుయాదవ్, నరసింహులు, షేక్షావలి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

# 24గంటలు స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

**– జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నియమించిన పోలీసు బలగాలు 24గంటల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్‌బ్లాక్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో 8నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లకు సంబంధించిన సీసీ కెమెరాల లైవ్ ఫీడ్‌ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జేసీ నారపురెడ్డి మౌర్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ, కారిడార్లను కవర్ చేసేలా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లో పార్లమెంట్, అసెంబ్లీకి సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లు 24గంటలు స్క్రీన్‌లో డిస్ప్లే అవుతూ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్‌కు షిఫ్ట్‌ల ప్రకారం నియమించిన రెవెన్యూ సిబ్బంది వివరాలను పోలీసు అధికారులకు అందజేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత విధులు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మ్డ రిజర్వ్ పోలీసు, స్థానిక పోలీసులకు తాగునీరు, భోజన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని డీఆర్‌వో, టిడ్కోలో ఎస్‌ఈలను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, కుడా వైస్ చైర్మన్, వెబ్‌కాస్టింగ్ నోడల్ అధికారి ప్రతాప్‌రెడ్డి, టిడ్కో ఎస్‌ఈఓ రాజశేఖర్, ఎమ్మిగనూరు ఆర్‌వో చిరంజీవి ఉన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లో పచ్చిరొట్టె పైర్లు సాగు చేసుకోండి

## - 50 శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌లో పచ్చి రొట్టె పైర్లు సాగు చేసి ఆశించిన ఫలసాయం సాధించాలంటే భూసారాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. రసాయనీలపై ఆధారపడితే నేలసారం దెబ్బతింటుందని సేంద్రియ ఎరువు వాడకంతో నేలకు సత్తువ లభించడమే కాకుండా రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని మండలంలోని రైతులందరు పచ్చి రొట్టి ఎరువుల విత్తనాలు 50 % సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాలలో జీలుగ విత్తన పంపిణీని మొదలైనదని రైతులు తమ యొక్క పట్టాదారు


జీలుగల పైరుతో (ఫైల్ ఫోటో)

పాస్‌బుక్‌లు ఆధార్‌కార్డుతో జీలుగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్‌కు చేసుకోవాలని కోరారు. మండలానికి 180 క్వింటాలు జీలుగలు కేటాయించలని ఏవో తెలిపారు. క్వింటా ధర 8800కుగాను 50% రాయితీతో 4400 రూపాయితో అలాగే 10 కేజీలు 880 రూపాయలతో సబ్సిడీపోను 440 రూపాయలు చెల్లించి తీసుకోవాలని కోరారు. ఎకరాకు 12 కిలోల విత్తనాలను చల్లుకోవాలని భూమిలో పేరుకుపోయిన చౌడును తగ్గించుకోవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

## - జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సురేంద్ర


అన్నదానం చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** టీజీ వెంకటేష్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సురేంద్ర అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని బిక్యాంపులో ఉన్న మన వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాది టీజీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. అనాథలకు అన్నదానం నిర్వహించడం ఎంతో గొప్పది అన్నారు. టీజీ వెంకటేష్ సేవా కార్యక్రమాలకు ఇచ్చిన సహకారం మరువలేనిదన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధం కావాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు రైతులకు సరిపడ విత్తనాలు, ఎరువులను పంపిణీ చేసేందుకు సన్నద్ధం కావాలని వ్యవసాయాధికారులకు జిల్లా వ్యవసాయ అధికారిణి పి.వరలక్ష్మి సూచించారు. గురువారం నగరంలోని వ్యవసాయ శాఖ సమావేశ భవనంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు 4లక్షలకుపైగా హెక్టార్లలో వివిధ రకాల పంటలను సాగు చేస్తారని వాటికి సంబంధించిన ఎరువులు, విత్తనాలను సబ్సిడీ రూపంలో ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు అండగా


సమావేశంలో మాట్లాడుతన్న జేడీఏ వరలక్ష్మి

ఉండి సాగుకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏడీఏ షాలురెడ్డి, ఏవోలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సోమన్న

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని సీఆర్ భవన్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ ఎన్నికల హడావిడిలో పడి కార్పొరేట్, విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, వాటిని విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నారాయణ, చైతన్య, ఎడిఫై, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, అతేనా, శ్రీలక్ష్మి, మాంటిస్సోరి, ఇండస్, సెయింట్ జోసెఫ్, యూనిక్, రవీంద్ర వంటి విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి వాటిపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, అజయ్, మౌలాలి, షఫి, సూరి, దగ్గన్న, చిన్న, నవనీత్, బాలాజీ పాల్గొన్నారు.

# గెలుపు ఓటములపై జోరుగా పందెములు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ సరళి పెరిగి ఉత్సాహంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఆయా పార్టీల నాయకులు తమ గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటింగ్ సరళి పెరగడం వల్ల తమ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగి ఓటు శాతం పెరిగిందని వైసీపీ నాయకులు అంటుండగా, టీడీపీ నాయకులు ప్రభుత్వంపై వ్యతిరేకత వల్లే ఓటింగ్ పెరిగిందని టిడీపీ పార్టి నాయకులు అంటున్నారు. దీంతో ఇరు పార్టి నాయకులు తమ అభ్యర్థులు గెలుస్తారన్న ఎవరి ధీమా వారికి ఉండడంతో గ్రామాలలో పందెములు జోరుగా జరుగుతున్నాయి. ఇప్పటికే మధ్యవర్తుల ద్వారా పందెములు జరుగుతుండగా మరికొందరు మెజారిటీలపై కోడా పందెంలు జోరుగా పెడుతున్నారు. ఎన్నడూలేని విధంగా ఆయా పార్టీల నాయకులు గెలుపు ఓటములపై పందెంలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. ఇక్కడి నాయకులతో పాటు రాష్ట్రస్థాయిలో కూడా రాజకీయాలపై పందెములు మరింత జరుగుతుండడంతో ఆసక్తి మరింత పెరుగుతుంది. ముఖ్యంగా పిఠాపురం, మంగళగిరి, కుప్పం నియోజకవర్గాలపై కూడా పందెం రాయుళ్ళు పందెం కాస్తున్నట్లు తెలిసింది.



## అక్రమంగా తరలిస్తున్న

# 16 వెదురు బొంగుల సైకిళ్లు స్వాధీనం

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** మండలంలోని నారపురెడ్డికుంట ప్రాంతాలలో అక్రమంగా వెదురును నరికి రవాణా చేస్తున్న 16 సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మండల ఫారెస్టు రేంజర్ అధికారి నాసిర్‌ఝా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొబైల్ పార్టి డిప్యూటి రేంజర్ అధికారి నాగేంద్రనాయక్, సిబ్బందితో పాటు కలిసి దాడి చేయగా అక్రమంగా వెదురును తరలిస్తున్న వారిని పట్టుకొని సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వెదుర్ల విలువ సుమారు నలభై వేల దాకా ఉంటుందని వెదుర్లను గాజులపల్లె ఫారెస్టు ఆఫీసుకు తరలించినట్లు తెలిపారు. మండల ప్రజలు అక్రమంగా కలపనుగాని, వెదుర్లు గాని తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు సుబ్బయ్య, రవీంద్రానాయక్, తేజా, ఎఫ్‌బీవోలు మదార్‌సాహెబ్, రామకృష్ణ, రమణ, హైమావతి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.


వెదుర్ల సైకిళ్లను స్వాధీనం చేసుకున్న ఫారెస్టు అధికారులు

# నల్లమలలో తప్పిపోయిన యువకుడి ఆచూకీ లభ్యం


నల్లమలలో తప్పిపోయిన అరుణ్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలో యువకుడు అదృశ్యమైన విషయం 24 గంటల పాటు గ్రామ ప్రజలతో పాటు పోలీసులను ఉత్కంఠతకు గురిచేసి సంఘటన మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన 22 సంవత్సరాల తరుణ్ అనే యువకుడు గేదెలు కాసేందుకు అటవీ ప్రాంతంలోకి వెళ్ళాడు. సాయంత్రం అయినా ఆ యువకుడు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు అనుమానాలను వ్యక్తం చేసు అడవిలో గాలించారు. ఏదైనా జంతువు దాడిచేసిందా, చనిపోయాడా అనే అనుమానాలను వ్యక్తం చేస్తు కుటుంబ సభ్యులు చివరకు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి డ్రోన్ కెమెరాలతో గ్రామ సమీప నల్లమల అటవీ ప్రాంతంలో అటవీ శఖూక సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం దాదాపు 8 గంటల పాటు పోలీసులు ప్రయత్నం చేసినా యువకుడి ఆచూకీ లభ్యం కాలేదు. ఉన్నట్లుండి మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో యువకుడు లభ్యం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. యువకుడిని వివరణ కోరగా గేదెలు కాసేందుకు వెళ్ళిన తాను అటవీ ప్రాంతంలోకి కాస్త లోపలికి వెళ్ళడం జరిగిందని, దారి కనుక్కోలేక రాత్రంతా అడవిలో తిరగానని, చివరకు కృష్ణాపురం గ్రామం వద్దకు చేరుకోవడం జరిగిందని ఆ యువకుడు తెలిపారు.

# టి.బి. నివారణకు చర్యలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** టి.బి. నిర్మూలనకు చర్యలు తీసుకుంటు న్నట్లు డాక్టర్ రాబర్ట్ కెనడీ అన్నారు. గురువారం కోవెలకుంట్లలోని అన్ని సచివాలయాల పరిధిలో బి.సి.జి. టీకా వేసే కార్యక్రమం నిర్వహించా రు. డాక్టర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారందరికి షుగర్,బిపీ పేషంట్లకు, బరువు తక్కువ ఉన్న వారికి టి.బి. జబ్బు వచ్చి పోయిన వారికి టి.బి. వల్ల ఇంట్లో వ్యక్తులకు పొగత్రాగేవారికి టీకా వేయడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు. ముందు జాగ్రత్తగా టి.బి. రాకుండా ఉండేందుకు బి.సి.జి టీకా వేయడం జరుగుతుందాన్నారు. ఈరోజు నుండి ప్రతి గురువారం ఆయా సచివాలయాల పరిధిలో టీకా వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మునిస్వామి, ఏఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

# క్షయ వ్యాధి నివారణకు వ్యాక్సిన్


వ్యాక్సిన్‌ను వేస్తున్న వైద్య సిబ్బంది

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** క్షయ వ్యాధి నివారణకు ప్రతి గురువారం బీ.సి.జి. వ్యాక్సిన్‌ను పట్టణంలోని ప్రతి సచివాలయం పరిధిలో ప్రజలకు వేస్తున్నట్లు ఏఎన్ఎం దుర్గమ్మ అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి ఆగస్టు నెలాఖరు వరకు నెలలో నాలుగు గురువారాలు వేయడం జరుగుతుందని అన్నారు. 5వ సచివాలయంలో ఈరోజు 70 మందికి వ్యాక్సిన్ వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గీత, ఆశావర్కర్లు తులసి, అంకమ్మ, సురేఖా, స్వర్ణలత పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం | 17 మే 2024

## వేలం పాటల్లో రూ.22 లక్షల 94 వేల ఆదాయం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు గ్రామంలో వెలసిన నగరేశ్వర స్వామి రామస్వామి చెన్నకేశవ స్వామి, ఆంజనేయస్వామి దేవస్థానం భూముల కౌలు బహిరంగ వేలం గురువారం నిర్వహించారు. ఈ వేలం పాటల్లో రూ.22,94,000 ఆదాయం వచ్చినట్లు ఈవో మద్దిలేటి తెలిపారు. చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగంగా వేలం పాటలు నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన వేలం పాటల్లో ఓర్వకల్లు గ్రామంలోని సన్నిధి దేవాలయాలకు సంబంధించి గతంలో రూ.18,05,000 కాగా ఈ సంవత్సరం 22 లక్షల 94000 పోయి గతంలో కంటే రూ.4 లక్షల 89 వేలు ఆదాయం వచ్చినట్టు తెలిపారు. శ్రీ వేలం పాటల్లో దేవాదాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర మద్యం విక్రయాలు ఉపేక్షించం

★ నాగులదిన్నె చెక్‌పోస్టు దగ్గర తెలంగాణ మద్యం పట్టివేత



**నందవరం, మేజర్‌న్యూస్:** నందవరం మండల పరిధిలో ఎక్కడైనా అంతరాష్ట్ర మద్యం అమ్మకాలు చేపడితే ఎంతటివారిని అయినా ఉపేక్షించం అని నందవరం ఎస్ఐ తిమ్మయ్య పేర్కొన్నారు. గురువారం టి. సోమలగూడూరు గ్రామానికి చెందిన కురువ రాజు అనే వ్యక్తి తెలంగాన మద్యం తీసుకువస్తుండగా తనికీల్లో పట్టుబడ్డారు. 245 విస్కీ బాటిళ్లను ఓ సంచిలో సరిహద్దులు దాటిస్తుండగా అక్కడ కాపు కాసిన పోలీస్ సిబ్బందికి చిక్కారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర నదీతీరం వెంట ఎక్కడ అంతరాష్ట్ర మద్యం దాటుతుందో ప్రాంతాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇకపై ఎవరైనా అలాంటి వ్యాపారాలు చెయ్యకుండా మానుకుంటే మంచిదన్నారు. ఎంతటివారిని అయినా కేసులు పెట్టి తీరుతాం అన్నారు. జిల్లా పోలీస్ సూపరిండెంట్ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎలాంటి నిషేదిత వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మల్లికార్జున, సోమశే ఖర్‌లు పాల్గొన్నారు.

## దళితుడి ప్రాణం కాపాడిన ఆనంద్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న ఎవరికైనా సరే ఆనంద్ చెవిలో పడిన వెంటనే రక్తదానం చేయడానికి వెనుకాడడు. శిరివెళ్ళ ఎస్సీ కాలనీకి చెందిన బాలస్వామి అనారోగ్యంతో నంద్యాలలోని ఒక ప్రవేట్ ఆసుపత్రిలోని శాంతిరాం ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని చెప్పిన వెంటనే పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఆనంద్. వెంటనే శాంతిరాం ఆసుపత్రి వైద్యాధికారులను పిలిపించి వివరాలు తెలుసుకుని రోగికికు తక్షణమే ఓ పాజిటివ్ రక్తం కావాలని చెప్పగా నేను ఇస్తానని ఆనంద్ రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడారు.


బాధితుడికి రక్తదానం చేస్తున్న ఆనంద్

## రిమాండ్ ముద్దాయి మృతిపై 21న విచారణ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 13వ తేదీన కుర్ర వెంకటరమణ కుమారుడు కొండలరావు మృతి చెందారు. రొల్లగుంటల మండలం కోతపట్నం గ్రామం అనకాపల్లి జిల్లాకు చెందిన కొండలరావు నంద్యాల మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో అతనిపై ఎన్‌డిపీఎస్ యాక్ట్ కింద నంద్యాల ఉపకారాగారంలో రిమాండ్ ముద్దాయిగా ఉన్నారు. రిమాండ్ ముద్దాయి మృతిపై ఈనెల 21వ తేదీన జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్రేట్ మెజిస్టీరియల్ విచారణకు నంద్యాల రెవెన్యూ విభాగాధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేషన్‌ను ఆదేశించారు. 21వ తేదీ ఉదయం 11గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో బహిరంగ విచారణ జరుపుతారని అధికారులు తెలిపారు. సాక్ష్యం ఇవ్వదలచిన వారు పై సమయంలో తమ వాంగ్మూలం ఇవ్వాలని కోరారు.

## జాతీయ విలువలతో విద్యను అందించాలి

– ఆచార్యులకు శిక్షణ

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ పీజీ సెంటర్‌లో గురువారం విద్యాభారతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి శిశు మందిర ఆచార్యుల శిక్షణ నిర్వహించారు. విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డాక్టర్ రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యారంగం సమాజంలో అత్యంత కీలకమైనదని విద్యతో పాటు విలువలు అందాలన్నారు. సరస్వతీ శిశు మందిరంలు విద్యతో పాటు సామాజిక విలువలు, సంస్కారములు అందిస్తున్నాయని పేర్కొన్నారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ విలువలతో కూడిన విద్య, మనదైన భారతీయ విలువలతో కూడుకున్న విద్య ఉండాలని, స్వతంత్రం వచ్చిన తదుపరి దీనిని రూపొందించుకోవాలని ఆనాడు జాతీయవాదులు భావించారన్నారు. జాతీయవాదులైన దేశభక్తులు మనదైన భారతీయ విలువలతో కూడుకున్న పాఠశాలలను విద్యారంగంలో ప్రారంభించారు. విద్యాభారతి విద్యారంగమునకే తలమానికం అన్నారు. ఈస్థాయికి రావడానికి కారణం శిశు మందిరంలో సేవలు అందించు ఆచార్యులు అన్నారు. ఆచార్యులలో నిగూఢంగా ఉన్న అంతర్గత శక్తిని వెలికితీయాలని ఆ శక్తి శిశు మండిరం బలోపేతం కావడానికి ఉపయోగపడాలన్నారు. శిక్షణ ద్వారా వికాసం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, ప్రముఖ వ్యాపారవేత్త సత్యనారాయణ, నరసింహులు, డాక్టర్ ఉదయ్ శంకర్, భాస్కర్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విద్యాభారతి సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి


శిక్షణకు హాజరైన ఆచార్యులు

## జీవనశైలిలో మార్పులతో అదుపులో రక్తపోటు

- కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగేంద్రప్రసాద్ తోట
- నేడు అంతర్జాతీయ రక్తపోటు దినోత్సవం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** జీవనశైలిలో మార్పులు వస్తేనే రక్తపోటు అదుపులో ఉంటుందని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగేంద్రప్రసాద్ తోట అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు ఒక బిలియన్ మందికిపైగా ప్రజలు రక్తపోటుతో జీవిస్తున్నారన్నారు. వీరిలో చాలామందికి సమస్య ఉందని కూడా తెలియదన్నారు. అధికంగా ఆల్కహాల్ తీసుకోవడం, జంక్‌ఫుడ్ తీసుకోవడం రక్తపోటు అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక అరగంట నడక సాగించాలన్నారు. అప్పుడే రక్తపోటు అదుబాటులో ఉంటుందన్నారు. అధిక బరువును నియంత్రించుకోవాలన్నారు. అధిక బరువు మనిషి ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందన్నారు. ప్రతి ఏడాది మే 17న అంతర్జాతీయ రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు.


డాక్టర్ నాగేంద్రప్రసాద్ తోట

## వసుధా ఫౌండేషన్ సహకారం మరువలేనిది


ఆర్థిక సహకారం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** వసుధా ఫౌండేషన్ సేవలు మరువలేనివని పేద ప్రజల వైద్యానికి ఇబ్బందులు రాకూడదని ఉద్దేశంతో ఫౌండేషన్ ద్వార ఆర్థికంగా సహకారం అందజేయడం జరుగుతుందని మంతెన వెంకటరామరాజు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నామని వసుధా ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య తెలిపారు. గురువారంనాడు పట్టణంలోని టంగుటూరు శీనయ్య కార్యాలయంలో 30వేలు విలువ చేసే చెక్కులను జోలాపురం గ్రామానికి చెందిన చాకలి వెంకట సుబ్బయ్య మరియు బనగానపల్లె పట్టణం పంచమపేటకు చెందిన ప్రభాకర్ , చెర్లోకొత్తూరు గ్రామానికి చెందిన బాల హుసేనమ్మలకు ఒక్కొక్కరికీ 10వేల రూపాయల చొప్పున టంగుటూరి శీనయ్య చేతులమీదుగా ఆర్థిక సహకారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ వసుధా ఫౌండేషన్ అద్యక్షులు మంతెన వెంకటరామరాజు సహకారంతో కరోనా కష్టకాలంలో కూడా పేద ప్రజలకు ఎంతో ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. వసుధా ఫౌండేషన్ ద్వార లబ్ధిపొందిన వ్యక్తులు మాట్లాడుతూ తమకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, మాజీ సింగిల్ విండో అద్యక్షులు మల్లా రెడ్డి, అద్వకేటు నాగేంద్ర రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు జోలాపురం మదన్ మోమన్ రెడ్డి, తలారి తిరుమలయ్య, యాగంటిపల్లె బండి మల్లేశ్వర రెడ్డి, దస్తగిరి, బత్తుల భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, బెడదల అంకిరెడ్డి, బెడదల క్రిష్ణా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కాసుల జంగంశెట్టి, బింగిమళ్ల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపుకు
## అన్ని ఏర్పాట్లు చేసుకోండి : కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీన ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరంగ్ కళాశాలల్లో నిర్వహించే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని రిటర్నింగ్, నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సూపర్‌వైజర్, అసిస్టెంట్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్ ఉండాలని ఇందుకు సంబంధించి 760మంది సిబ్బంది అవసరమవుతారని ఆ మేరకు సిబ్బందిని సిద్ధం చేయాలన్నారచు. క్యూ ఆర్ కోడ్ రీడర్, పిజియోన్ హోల్, డ్రమ్స్, వీవీ ప్యాడ్ పిజియోన్ హోల్ తదితర స్టేషనరీ సామాగ్రిని సమకూర్చాలని మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిని ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన ఇచ్చేందుకు శిక్షణ ఇచ్చేందుకు మెటీరియల్‌ను సిద్ధం చేసుకోవాలన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయిన తరువాతనే ఈవీఎంల లెక్కింపు ప్రారంభించాలన్నారు. అన్ని పార్టీల ఏజంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని ఆమేరకు ఏర్పాపట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో డీఆర్వో పద్మజ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు , నోడల్ అధికారులు పాల్గొన్నారు.


కలెక్టర్ చాంబర్‌లో ఎన్నికల ఓట్ల లెక్కింపుపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

సూర్య



## పత్తికొండలో భారీ మెజార్టీతో

# గెలుపు ఖాయం

- వైసీపీ జెండా ఎగురవేస్తాం
- ఎమ్మెల్యే శ్రీదేవి

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని, పత్తికొండలో భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని, వైసీపీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ధీమా వ్యక్తం చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటమి అసహానంతో టీడీపీ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారికి దూరంగా ఉండాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు విజ్ఞాప్తి చేశారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సొంత డబ్బులు ఖర్చు చేసి తన విజయం కోసం శ్రమించిన కార్యకర్తలను తాను ఎన్నటికీ విస్మరించనని సభముఖంగా తెలిపారు. నియోజకవర్గంలో ఎంతోమంది తన విజయం కోసం నిరంతరం పని చేశారని కొనియాడారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాసు, మాజీ సర్పంచు సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, వైసీపీ నాయకులు గోరంట్ల నాగరాజు, భరత్ రెడ్డి, గాంధీరెడ్డి, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

### క్రీడాకారుల సమక్షంలో

## టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు గురువారం క్రీడాకారుల సమక్షంలో ఘనంగా జరిగాయి. నగరంలోని టీజీ నివాసంలో టీజీవీ స్పోర్ట్స్ అకాడమీ తైక్వాండో విద్యార్థులు టీజీ వెంకటేష్ శాలువ, పూలదండలతో సత్కరించారు. తైక్వాండో క్రీడాకారులు తెచ్చిన కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా తైక్వాండో శిక్షకడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీజీ వెంకటేష్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అకాడమీ స్థాపించారన్నారు. చిన్నతనం నుంచే ఆత్మరక్షణ క్రీడా సాధన చేయాలని, ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హరిక్రిష్ణ, ఈరన్న, నందిని, భార్గవత్, తేజశ్విని, తిలక్, సాయి, క్రిష్ణకుమార్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న టీజీ వెంకటేష్

## గ్రంథాలయశాఖ ఆకస్మిక తనిఖీ



గ్రంథాలయశాఖను తనిఖీ చేస్తున్న కె.ప్రతాప్

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** బనగానపల్లె గ్రంథాలయశాఖను గురువారంనాడు ఆ సంస్థ కార్యదర్శి శ్రీ కె. ప్రకాష్ అకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రికార్డు మెయింటెనెన్స్ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. సమ్మర్ క్యాంపులో భాగంగా గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులతో ఆయన సంభాషించారు. అలాగే ప్రతిరోజు లైబ్రేరీని సందర్శించి జ్ఞానాన్ని పెంచుకోవాలని వారు సూచించారు.

### పెద్దకడుబూరులో పూర్తిగా లోపించిన

## పారిశుధ్యం



**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో పలు కాలనీల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి. పంచాయతీ సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామంలో కురవ. ఎస్సీ. లక్మీపేట కాలనీలలో మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త. చెదారం. ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ గ్లాస్‌లతో నిం డిపోయి మురుగు నీరంతా రోడ్లపైకి చేరడంతో రోడ్డుపై వెళ్లే పాద చారులకు దుర్వాసన వెదజల్లుతోందని గ్రామంలోని పలువురు ప్రజ లు తెలిపారు. అలాగే స్థానిక ఎస్సీ కాలనీ నుండి పోలీసు స్టేషన్‌కు వెళ్ళే మార్గంలో రోడ్డుపైనే తినివేసిన విస్తరాకులు. మద్యం సేవించి న ప్లాస్టిక్ గ్లాసులు. పేంటదిబ్బలు. కాగితాలు.దీనికితోడు పందులు స్వైర విహారం చేయడంతో దారి గుండా వెళ్లే ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఆలాగే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంముందు మరీదర్భరంగా మారడంతో వైద్యంకోసం వెళ్లే వారు అటురోగులు ఇటు వైద్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గ్రామంలో కొంతమందికి వాంతులు విరేచనాలవల్ల కొంత మంది ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నాట్లు సమాచారం. గ్రామంలో పారిశుధ్యం లోపించినందున అంటురోగా లు ప్రబలే అవకాశాలు కనిపిస్తున్నాయని వివిధ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే పారిశు ధ్యంలోపించిన ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### ఎన్నికల సిబ్బందికి సరైన విధంగా

## గౌరవ వేతనం చెల్లించాలి: ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లాలో 13న జరిగిన సాధారణ ఎన్నికల విధులలో పాల్గొన్న పోలింగ్ సిబ్బందికి సరైన విధంగా గౌరవ వేతనం చెల్లించాలని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ను కోరారు. గురువారం స్థానికజిల్లా కార్యాలయంలో జరిగిన ఏపీటీఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పిఓ, ఏపీఓ లకు ఆరు రోజులకు, ఓపిఓ లకు నాలుగు రోజులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉండగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు పిఓ, ఏపీఓ లకు ఐదు రోజులకు, ఓపిఓలకు మూడు రోజులకు మాత్రమే గౌరవ వేతనం చెల్లించడం అన్యాయ మని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమీప కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలు పిఓ, ఏపీఓలకు ఆరు రోజులకు గౌరవ వేతనం చెల్లించారని వారన్నారు. కావున నంద్యాల జిల్లాలో కూడా పిఓ, ఏపీఓలకు ఆరు రోజులకు, ఓపిఓలకు నాలుగు రోజుల కు గౌరవ వేతనం చెల్లించాలని వారు జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు చాలా చోట్ల డ్యూటీ సర్టిఫికె ట్స్ ఇవ్వలేదని సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల ద్వారా ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్స్ పంపించే విధంగా చర్యలు తీసుకోవాలనివారుకలెక్టర్‌ను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు చేయలేకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళ ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడ్డారని, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.రాష్ట్రంలో గౌరవ వేతనం చెల్లించడంలో ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా ఉందని అలా కాకుండా రాష్ట్రమంతటా ఒకే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారిని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ఆర్. జయరాం, జిల్లా కార్యదర్శులు మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, జిల్లా నాయకు లు మానపాటి రవి, నగిరి. వెంకటేశ్వర్లు, ఎం. పవన్ కుమార్, టి. గోపాల్ రావు, ఎన్. సి హెచ్. మద్దిలేటి, ఎస్. రమణ యాదవ్, ఎం. ప్రతాప్ రెడ్డి, ఎస్. మహబూబ్ బాషా, జై. వై. కృష్ణమూర్తి, బి. వెంకటరమణ, లింగాల. బాలస్వామి, ఖలీల్ అహ్మద్, వై. విజయకుమార్, కాసిం సాహెబ్, కె. వెంకటరామిరెడ్డి, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు

## మంత్రి బుగ్గనను అరెస్టు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** గిరిజనుడు మాజీ పోలీసు అధికారి పిఎన్.బాబుపై భౌతిక దాడులకు పాల్పడిన కేసులో మంత్రి బుగ్గన, అతని అనుచరులను తక్షణమే అరెస్టు చేయాలని టీఎన్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాగిరి చంద్రప్ప మాటాల్డుతూ సార్వత్రిక ఎన్నికల్లో డోన్ నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పిఎన్.బాబును మంత్రి బుగ్గన అనుచరులు కులం పేరుతో దూషించి, చంపడానికి ప్రయత్నించడం పిరికిపంద చర్య అన్నారు. మంత్రి బుగ్గన అధికార దర్పంతో, అహకారంతో నియంతృత్వ ధోరణితో అధికారం అడ్డు పెట్టుకొని లా దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. పిఎన్.బాబుపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎఫ్‌నాయకులు రాఘవేంద్ర, మధుక్రిష్ణ, రామరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

## బిల్లలాపురంలో కబడ్డీ పోటీలు

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీభాగీరథ మహర్షి జయంతి పురస్కరించుకుని మండలంలోని బిల్లలాపురం గ్రామంలో నాలుగు రోజుల నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మధు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గురువారం ఫైనల్ పోటీలు కాకనూరు, డోన్ నియోజకవర్గ నియోజకవర్గం ప్యాపిలి మధ్య ఫైనల్ పోటీలను తిలకించారు. మొదటి బహుమతి ప్యాపిలి కబడ్డీ బృందంకు బహుమతి అందజేయడం జరిగింది. రెండో బహుమతి కాకనూరు, మూడో బహుమతి శ్రీరామ్ కబడ్డీ బృందంకు, నాలుగో బృందం బిల్లలాపురం బృందంకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈకబడ్డీ పోటీల నిర్వాహకుడు బిల్లలాపురం గ్రామ న్యాయవాది అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భూమా రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చల్లా మధు, బాలముని, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, పెద్దకొట్టాల బీజేపీ నాయకుడు రమణారావు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను తిలకిస్తున్న అభిరుచి మధు



కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్



# సరస్సు అడుగున ఉన్న గాలి బుడగ పైకి లేచినపుడు ఏమవుతుంది....?

**1.** అల్మట్టి ఆనకట్ట ఏ నదిపై ఉంది?
1) గోదావరి 2) కావేరి
3) కృష్ణా 4) మహానది

**2.** నాసిక్ ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

**3.** సాంబార్ సరస్సు రాజస్థాన్‌లోని ఏ పట్టణానికి దగ్గరలో ఉంది?
1) భరత్‌పూర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

**4.** భారతదేశంలోని అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఆంధ్రప్రదేశ్ 2) అస్సాం
3) మధ్యప్రదేశ్ 4) ఒడిశా

**5.** ఇండియా, బంగ్లాదేశ్‌లలో ప్రవహించే నది?
1) గోదావరి 2) గంగా
3) మహానది 4) బ్రహ్మపుత్ర

**6.** కృష్ణానది పుట్టుక?
1) నాసిక్ 2) గంగోత్రి
3) మహాబలేశ్వర్ 4) మహాబలిపురం

**7.** ఏ నది పశ్చిమం వైపు ప్రవహిస్తూ అరేబియా సముద్రంలో కలుస్తుంది?
1) గంగ 2) నర్మద
3) మహానది 4) గోదావరి

**8.** దాల్ సరస్సు ఉన్న ప్రాంతం?
1) ఉత్తరాఖండ్ 2) పశ్చిమబెంగాల్
3) జమ్మూ&కాశ్మీర్ 4) అరుణాచల్‌ప్రదేశ్

**9.** ఈ క్రింది వానిలో ఏ నది అమర్ కంటక్ నుండి మొదలవుతుంది?
1) దామోదర్ నది 2) నర్మద నది
3) మహానది 4) తపతి

**10.** గాంధీసాగర్ దామ్ క్రింది వానిలో దేనిలో భాగం?
1) చంబల్ ప్రాజెక్టు 2) కోసి ప్రాజెక్టు
3) దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు
4) భాక్రానంగల్ ప్రాజెక్టు

**11.** సూరత్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?
1) యమున 2) తపతి
3) గోదావరి 4) మహానది

**12.** సముద్ర తీరప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం
1) గుజరాత్ 2) కేరళ
3) ఒడిశా 4) మహారాష్ట్ర

**13.** దక్షిణ భారతదేశంలో అత్యంత పొడవైన నది?
1) కృష్ణా 2) పెన్నా
3) గోదావరి 4) మంజీర

**14.** స్వర్ణముఖి దేనికి ఉపనది?
1) నాగావళి 2) కృష్ణా
3) గోదావరి 4) వేదవతి

**15.** జోగ్ జలపాతం ఉన్న రాష్ట్రం?
1) కర్ణాటక 2) ఒడిశా
3) కేరళ 4) సిక్కిం

**16.** తుంగభద్ర బహుళార్థ సాధక ప్రాజెక్టులో ఏ రెండు రాష్ట్రాల భాగస్వామ్యం ఉంది?
1) ఆంధ్రప్రదేశ్-మధ్యప్రదేశ్
2) ఒడిశా-ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్-కర్ణాటక
4) తమిళనాడు-ఆంధ్రప్రదేశ్

**17.** రాజస్థాన్‌లోని సాంబార్ సరస్సు దేనికి ఉదాహరణ?
1) మేటియోరిక్ సరస్సు 2) బోల్సన్
3) బ్లో అవుట్ 4) గ్రైబ్సన్

**18.** భారతదేశంలో అతి పెద్ద మంచినీటి సరస్సు?
1) పులికాట్ 2) ఉలార్
3) కొల్లేరు 4) వెంబానాడ్

**19.** తూర్పు నుండి పడమర వైపు ప్రవహించు నది?
1) తపతి 2) కావేరి
3) కృష్ణా 4) మహానది

**20.** చిత్రావతి నది దేనికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) మహానది

**21.** మధ్యప్రదేశ్‌లోని పన్నా నేషనల్ పార్కు గుండా ప్రవహించే నది?
1) నర్మద 2) తపతి
3) కెన్ 4) సట్లెజ్

**22.** ఈ క్రింది నదులలో హిమాలయాల కన్నా ప్రాచీనమైనది ఏది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) కోసి

**23.** ఏ రాష్ట్రంలో కావేరి అత్యంత పొడవైన నది?
1) కేరళ 2) తమిళనాడు
3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్

**24.** బ్రహ్మపుత్ర నదిని క్రింది వాటిలో ఏ పేరుతో పిలుస్తారు?
1) అతి పెద్ద నది 2) చిన్న నది
3) అస్సాం దు:ఖదాయని 4) తూర్పునది

**25.** ఇండియాలో అత్యంత పొడవైన నది?
1) కోసీ నది 2) అలకనంద నది
3) యమునా నది 4) గంగానది

**26.** ఈ క్రింది వానిలో లాగూన్ (సరస్సు) కానిది?
1) అష్టముడి సరస్సు 2) చిలుక సరస్సు
3) పెరియార్ 4) పులికాట్

**27.** ప్రపంచ ప్రసిద్ధి చిల్కా సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమబెంగాల్ 2) రాజస్థాన్
3) కేరళ 4) ఒడిశా

**28.** సరస్సు అడుగున ఉన్న గాలిబుడగ పైకి లేచినపుడు?
1) దాని పరిమాణం పెరుగును
2) దాని పరిమాణం తగ్గును
3) అదే పరిమాణం ఉంటుంది.
4) గిన్నె వలె పలుచన అయిపోతుంది

**29.** గంగానది పొడవు దాదాపు ఎన్ని కిలోమీటర్లు?
1) 2710 కి.మీ. 2) 2610 కి.మీ.
3) 2410 కి.మీ. 4) 2510 కి.మీ.

**30.** ఈ క్రింది నదులలో దేనిని బంగ్లాదేశ్‌లో 'పద్మ' అని పిలుస్తారు?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) మెకాంగ్ 4) హుగ్లీ

**31.** ఈ క్రింది వానిలో ఏ నది పశ్చిమ కనుమలలో ఉద్భవించలేదు?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

**32.** ఈ క్రింది నాలుగు నదులలో పొడవులో చిన్నది ఏది?
1) గంగ 2) సింధు
3) వోల్గా 4) హుయాంగ్‌హూ

**33.** ఈ క్రింది వాటిలో సరిగా జతపరచనిది ఏది?
1) కాన్పూర్-గంగ 2) ఢిల్లీ-యమున
3) లక్నో-బేట్వా 4) జబల్పూర్-నర్మద

**34.** క్రింది నదులలో ఎక్కువ పొడవైనది?
1) బ్రహ్మపుత్ర 2) గంగా
3) గోదావరి 4) నర్మద

**35.** ఆరావళిలో ఆవిర్భవించి కాంబె గల్ఫ్‌లోనికి ప్రవహించు నది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతీ 4) సాహిబి

**36.** గోదావరి-మహానది మధ్య ఉన్న ప్రాంతానికి పేరు?
1) కోస్తా ఆంధ్ర 2) కళింగ
3) త్రిలింగ 4) రాయలసీమ

**37.** కటక్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?
1) మహానది 2) తపతి
3) కావేరి 4) నర్మద

**38.** ఒడిశాలోని చిల్కా సరస్సుకు సంబంధించి వాస్తవం కానిది ఈ క్రింది వానిలో ఏది?
1) అది ఉప్పునీటి సరస్సు
2) అది మంచినీటి సరస్సు
3) అది కుర్దా, గంజాం, పూరీ జిల్లాల్లో విస్తరించి ఉంది
4) అది 1200 చ.కి.మీ.లలో విస్తరించి ఉంది

**39.** ఇండియాలో అతి పెద్ద నది?
1) బ్రహ్మపుత్ర 2) గంగ
3) యమున 4) కావేరి

**40.** శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) జీలం 2) సట్లెజ్
3) గోమతి 4) అల్కానంద

**41.** 'పోంగ్ డ్యామ్' ఏ నదిపై నిర్మించుబడింది?
1) బియాస్ 2) సట్లెజ్
3) రావి 4) జీలం

**42.** ఈ క్రింది వానిలో సరిగా జత కుదిరింది ఏది?
1) సర్దార్ సరోవర్-చంబల్
2) జుద్రా సరోవర్-తపతి
3) కోయనా-శరావతి
4) నారాయణపూర్-కృష్ణ

**43.** హిమాలయ సమూహానికి చెందని నది?
1) ఇండస్ (సింధు) 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) కృష్ణా

**44.** కోల్‌కత్తా ఏ నది ఒడ్డున ఉంది?
1) హుగ్లీ 2) గంగ
3) గోమతి 4) సరయు

**45.** బ్రహ్మపుత్ర నది ఎక్కువగా ఏ రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది?
1) పశ్చిమబెంగాల్ 2) బీహార్
3) ఉత్తరప్రదేశ్ 4) అస్సాం

**46.** సాత్పూరా పర్వత పంక్తులు ఏ నదుల మధ్య ఉన్నాయి?
1) నర్మద మరియు తపతి
2) నర్మద మరియు మాహి
3) నర్మద మరియు సోన్
4) తాపి మరియు గోదావరి

**47.** భారతదేశంలోని ఈ క్రింది నదులలో దేనికి డెల్టా లేదు?
1) కావేరి 2) మహానది
3) నర్మద 4) గోదావరి

**48.** వెంబానద్ మరియు లోక్‌తక్ సరస్సులున్న రాష్ట్రాలు?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా 4) ఒడిశా, రాజస్థాన్

**49.** క్రింది వానిని జతపరుచుము

| పొర సరిహద్దు | ఏయే పొరల మధ్య |
|---|---|
| 1. ట్రోపో పాస్ | ఎ. థర్మోస్ఫియర్ - ఎక్సో స్ఫియర్ |
| 2. స్ట్రాటో పాస్ | బి. మీసో స్ఫియర్ - థర్మో స్ఫియర్ |
| 3. మీసో పాస్ | సి. స్ట్రాటో స్ఫియర్ - మీసో స్ఫియర్ |
| 4. థర్మోపాస్ | డి. ట్రోపో స్ఫియర్ - స్ట్రాటోస్ఫియర్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**50.** వాతావరణం అధ్యయనాన్ని ఏమని పిలుస్తారు?
1. క్లైమోటాలజీ 2. వెదరాలజీ
3. మెటియోరాలజీ 4. సిస్మాలజీ

**51.** స్ట్రాటో ఆవరణము పైన భాగములో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరగటానికి గల కారణము గుర్తించండి.
1. ఉష్ణోగ్రత క్షీణత క్రమము వలన
2. వేడి గాలిని ఊర్ధ్వముఖంగా బదిలీ చేసే వహన ప్రక్రియ
3. ఓజోన్ వాయువు అతి నీలలోహిత కిరణాలను గ్రహించండి.
4. వాతావరణము ఓజోన్ పొరను వాయువు గ్రహింపచేయలేకపోవడం.

సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1.3 | 2.2 | 3.2 | 4.4 | 5.4 |
| 6.3 | 7.2 | 8.3 | 9.2 | 10.1 |
| 11.2 | 12.1 | 13.3 | 14.1 | 15.1 |
| 16.3 | 17.2 | 18.2 | 19.1 | 20.1 |
| 21.3 | 22.2 | 23.2 | 24.3 | 25.4 |
| 26.3 | 27.4 | 28.1 | 29.4 | 30.1 |
| 31.4 | 32.1 | 33.3 | 34.1 | 35.3 |
| 36.2 | 37.1 | 38.2 | 39.2 | 40.1 |
| 41.1 | 42.4 | 43.4 | 44.1 | 45.4 |
| 46.1 | 47.3 | 48.2 | | |
| 49.2 | 50.3 | 51.3 | | |



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూను నివారిద్దాం

- మండల వైద్యాధికారి


సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూను నివారిద్దామని మండల వైద్యాధికారి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా దోమలు మంచినీరు నిల్వ ఉన్నచోట గుడ్లుపెట్టి అభివృద్ధి చెందుతాయి కనుక,అవి పెరగకుండా ఫ్రైడే డ్రైడే అందరు పాటించాలన్నారు.అనగా నీరు నిలువ చేయు పాత్రలు ప్రతి వారం ఖాళీ చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. దోమ కుట్టకుండా దోమతెరలు వాడుట, ఇంట్లో పొగ పెట్టి దోమలను తరిమివేయుట చేయాలని చెప్పారు.జ్వరం వచ్చినచో రక్త పరీక్షలు చేసుకుని, చికిత్సలు తీసుకోవాలనీ అవగాహన కల్పించారు.అలాగే క్షయ వ్యాధి ఉండి,నివారణ పొందిన 18 నుండి 60 సంవత్సరాల లోపు వారికి బిసిజి టీకాలు వేసారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సూపర్వైజర్ రామలింగారెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ నాయక్,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపకారాగారం తనిఖీ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఉపకారాగారాన్ని ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్ వివిఎస్ మురళీ కృష్ణగురువారం తనిఖీ చేశారు. ఉపకారాగారానికి సంబంధించిన రికార్డులను, జైలు సిబ్బంది యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. కారాగారంలో ఉన్నటువంటి నిందితుల యొక్క కేసుల వివరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయాలు వసతులను గురించి వివరాలు తెలుసుకున్నారు. నిందితులకు ఉచిత న్యాయ సలహాలు అందించేందుకు న్యాయవాదులు ఉన్నారా లేదా, న్యాయవాదులను నియమించుకోలేని వారికి న్యాయ సేవా సంస్థ తరఫున ఉచిత న్యాయవాదిని నియమిస్తామన్నారు. రాజీ అయ్యే కేసులోకి సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు ఉపకారాగార అధికారి సెల్వంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రథమ ఆయుర్వేద గ్రంథం సుశ్రుత సంహిత

**–184 అధ్యాయాలతో కూడిన పురాతన గ్రంథం**

**– ఆయుర్వేద వైద్యనిపుణులు సుశ్రుతుడు**


ఆయుర్వేద వైద్యంలో ఆధ్యుడు సుశ్రుతుడు

**మంత్రాలయం మేజరున్యూస్:** సుశ్రుతుడిచే రచించబడిన మొట్టమొదటి ఆయుర్వేద గ్రంథం సుశ్రుతసంహిత . 184 అధ్యాయాలతో కూడినది ఈగ్రంథం. మనిషికి సంక్రమించే వ్యాధులు 1120గా నిరూపించబడినవి. మానవ శరీరనిర్మాణం తీరుతెన్నుల గురించి, ప్రతి అవయవ నిర్మాణం గురించి ఈగ్రంథంలో విపులంగా చెప్పబడింది. ఏడువందల పైబడిన ఔషదమొక్కల లక్షణ విశేషాలు, ఏవ్యాధికి ఏమొక్క ఎలా ఔషధంగా ఉపయోగపడి రోగాన్ని ఎలా తగ్గిస్తుందో ఉదాహరణ పూర్వకంగా నిరూపించబడింది. 64 రకాల ఖనిజాల నుంచి మందులను ఎలా తయారు చేయాలో ఈగ్రంథంలో లిఖించబడింది. అంతేకాక జంతు సంబంధమైన అవయవాల నుంచి 57 ఔషదాలను తయారుచేసే వైద్యవిధానం ఇందులో పొందుపరచబడింది. ఈసుశ్రుత సహితగ్రంథంలో సంపూర్ణ ఆయుర్వేద శస్త్ర చికిత్స విజ్ఞానం ఇమిడి ఉంది. ఈగ్రంథంలో ప్రధానంగా రెండు భాగాలున్నాయి. మొదటిది పూర్వతంత్ర కాగా రెండవది ఉత్తరతంత్ర. ఈగ్రంథంలో ఆయుర్వేదశాస్త్రంలో చెప్పబడిన అష్టాంగ హృదయం వివరించబడింది. అంతేగాక 101 శస్త్ర పరికరాల గురించి వివరించబడింది. సంపూర్ణ ఆరోగ్యాన్ని నిర్వహించుటకు అందరికీ ప్రయోజనకరమైన, అనువైన విధానాలతో తేలికగా అర్థం చేసుకొనే విధంగా ఈగ్రంథ రచన చేయబడింది. ఈతరంలో కూడా వైద్య సమాచారం నిమిత్తం ఒక బంగారు నిధి తరహాలో ఈగ్రంథం ఉపయోగపడుతోంది. ఏ చిన్న సర్జరీ లేకుండా అనేక వ్యాధులను నియంత్రించడానికి, తగ్గించడానికి ఎన్నో సూచనలు ఈ గ్రంథంలో చోటు చేసుకొన్నాయి. 8వ శతాబ్దంలో సుశ్రుతసంహిత ను అరబిక్ భాషలోకి 'కితాబ్ పాషూన్ ఎ హింద్'.. 'కితాబ్ ఇ సుస్రుద్, పుస్తకాలుగా అనువదించడం జరిగింది. ఈగ్రంథంలో విరిగిన ఎముకలను పనిచేసేందుకు వీలుగా కట్టేకర్ర బద్దీల గురించి ప్రస్తావన ఉంది. శస్త్రచికిత్సలలో వాడే వివిధ పరికరాల గురించి ప్రస్తావన ఉంది. శస్త్రచికిత్సల గురించి చర్చిండమే కాకుండా శస్త్రచికిత్సలలో వాడే వివిధ శలాకల గురించి ఏకంగా ఒక తంత్రాన్నే రచించడం జరిగింది. దీనినే 'శల్యతంత్ర' అంటారు. ఇతర వైద్య విభాగాలలో కూడా ఎంతో సాధికారత సాధించిన ఈయన గాయాలకు, పుండ్లకు చీము చేరకుండా నయం చేయడమే చికిత్స అని వేగవంతమైన చికిత్స ఇతర వ్యాధులను దరిచేరనీయదని సుశ్రుతుడు తన గ్రంథంలో పేర్కొన్నాడు. మత్తుమందు ఇవ్వకుండా శస్త్రచికిత్స చేయడం అమానుషమని భావించి మూలికా రసం, సోమరసం ద్వారా మత్తు తలిగించి 'అనస్తీషియా' ప్రక్రియకు తొలిరూపం అందించిన మహానుభావుడు శుశ్రుతుడు.

### నిత్యం పోలీస్ పహారాలో

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత

**- ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ**


రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న కలెక్టర్


రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న ఎస్పీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా చర్యలు అత్యంత పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు భద్రతా సిబ్బందిని ఆదేశించారు. గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఈవీఎం బాక్సులను భద్రపరిచిన ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డులు, జిల్లా ఆర్మ్, పోలీస్ గార్డులు, సివిల్ పోలీస్ బందోబస్తు కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. భద్రతా చర్యల్లో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. స్ట్రాంగ్ రూంల పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్ అమలులో ఉంటుందని, నిరంతరం సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షించేలా పోలీసుల పహారా ఉండాలని ఆదేశించారు. డిఎస్పీ స్థాయి అధికారి 24గంటల పాటు భద్రతను పర్యవేక్షిస్తుంటారన్నారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. స్ట్రాంగ్ రూంలు తెరిచే ముందు, మూసే సమయంలో సీసీటీవీ కెమెరాల్లో సీల్ కనిపించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ ఫుటేజ్‌లు అన్ని కమాండ్ కంట్రోల్ కు కనెక్ట్ చేయబడి 24గంటలు సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎటువంటి గొడవలకు వెళ్లకుండా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీస్ యంత్రాంగం నిరంతరం పని చేస్తుందన్నారు. జిల్లాలో పోలీస్ యంత్రాంగం అన్ని భద్రత చర్యలు చేపట్టిందన్నారు. జూన్ 4న ఓ్ల లెక్కింపు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లపపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అపోహలు, తప్పుడు సమాచారాలు నమ్మి ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అష్టాదశ పురాణాల సంక్షిప్త విషయం

**మంత్రాలయం మేజరున్యూస్:** అష్టాదశ పురాణాలపై సంక్షిప్త విషయం ఏమిటంటే.. ఈఅష్టాదశపురాణాలను రచించిన వారు వేదవ్యాసమహర్షి. వీటిని లోకానికి చెప్పినవారు సూతమహర్షి.మొదటిసారి విన్నవారు నైమిశారణ్యంలో శౌనకుడు, వేలాది ఋషులు. 1) మత్స్య పురాణం: మత్స్యావతారంలో విష్ణువు మనువునకు బోధించాడు. 2) మార్కండేయ పురాణం మార్కండేయ మహర్షిచే చెప్పబడింది. శ్లోకములు తొమ్మిది వేలు. మహత్యములు శివమహత్యం, విష్ణుమహత్యం, దేవీమహత్యం, ఇంద్రుడు, సూర్యుడు, అగ్ని దేవతల మహత్యములు. హోమములు: చండీహోమం, శతచండీహోమం, సహస్ర చండీహోమం, వాటిని ఆచరించు విధానం వివరింపబడింది. 3)భాగవత పురాణం: వేదవ్యాసమహర్షి శుకమహర్షికి, శుకమహర్షి పరీక్షితునకు బోధించారు. శ్లోకములు పద్దెనిమిది వేలు కలవు. శ్రీమహావిష్ణువు అవతారములు గోపాలుని జననం, జీవితం, లీలలు వివరించబడింది. 4) భవిష్యపురాణం: సూర్యభగవానుడు మనువుకు బోధించాడు. ఇందులో శ్లోకములు 14500, ఇందులో సూర్యోపాసన, అగ్నిదేవుని ఆరాధనా విధానం, వర్ణాశ్రమ ధర్మాలు, రాబోవుకాలంలో జరుగబోయే విషయాలు వివరింపబడ్డాయి. 5) బ్రహ్మపురాణం: బ్రహ్మదేవుడు దక్షుడికి చెప్పడం జరిగింది. ఆదిపురాణం దీన్ని సూర్యపురాణం అని కూడా అంటారు. శ్లోకములు పదివేలు. ఇందులో మార్కండేయ చరిత్ర, కాశ్యప మహర్షి చరిత్ర కలవు. వర్ణాశ్రమ ధర్మాలు, స్వర్గం నరకం గురించి వివరణలున్నాయి. 6) బ్రహ్మాండపురాణం: బ్రహ్మ మరీచి మహర్షికి చెప్పడం జరిగింది. శ్లోకములు పన్నెండు వేలు, ఇందులో రాధాదేవి చరిత్ర, నల్లనయ్య చరిత్ర,పరశురామచరిత్ర, శ్రీరామ చరిత్ర, స్తోత్రాలు: గాంధర్వ శాస్త్రం, ఖగోళశాస్త్రంమరియూ ఇందులో స్వర్గం నరకం గురించి వివరించబడింది. 7) బ్రహ్మ వైవర్త పురాణం: సావర్ణుడు నారదునికి చెప్పడం జరిగింది. శ్లోకములు పద్దెనిమిది వేలు, ఇందులో స్కంద వైభవం, గణేశ వైభవం, రుద్రవైభవం, నల్లనయ్య వైభవం ఉన్నాయి. పుట్టుకకు కారణమైన వాతవరణం వర్ణన కలదు. పంచ శక్తుల ప్రభావం: దుర్గ, లక్ష్మి, సరస్వతి, సావిత్రి, రాధ వీరి ప్రభావం గురించి వివరించబడింది. 8) వరాహపురాణం: వరాహావతారంలో విష్ణువు భూదేవికి వివరించాడు. శ్లోకములు పదివేలు, ఇందులో శివలింగ ఉపాసన, శివపార్వతుల కళ్యాణం, శివ గణేష చరిత్ర, కార్తికేయ చరిత్ర, భూగోళం వర్ణన, ఋతువుల వర్ణనవివరించబడినది. 10) వాయుపురాణం: వాయుదేవుడు ఋషులకు చెప్పడం జరిగింది. శ్లోకములు ఇరువది నాలుగు. ఇందులో శివుధి మహత్యం, కాలం, కాలమానం, భూగోళం, సౌరమండలం గురించి వివరించబడింది. 11)విష్ణుపురాణం: పరాశరుడ తన శిష్యుడైన మైత్రేయునికి చెప్పడం జరిగింది. చరిత్రలు: నల్లనయ్య చరిత్ర, ధ్రువ చరిత్ర, ప్రహ్లాద చరిత్ర, భరతుడి చరిత్ర మొదలైనవి వివరించబడ్డాయి. 12)అగ్నిపురాణం: అగ్నిదేవుడు వశిష్టునకు చెప్పడం జరిగింది. శ్లోకములు పదిహేనువేల నాలుగు వందలు, ఇందులో పదిహేనువేల నాలుగు వందలు. ఇందులో శివోపాసన. గణేష ఉపాసన, దుర్గా ఉపాసన, భగవదుపాసన. శాస్త్రములు: వ్యాకరణం, చందస్సు, వైద్యం, లౌకిక ధర్మములు, రాజకీయం, పరిపాలన, భూగోళశాస్త్రం, ఖగోళశాస్త్రం, జ్యోతిష్యం మొద లైనవి. 13) నారదపురాణం: నారదుడు సనకసనందులకు వివరించాడు. శ్లోకములు: ఇరువది ఐదువేలు, ఇందులో వేదపాదస్తవం, శివస్తోత్రం, వేదాంగములు వ్రతములు, క్షేత్రములు బదరీనాథ్, ప్రయాగ, వారణాసి, క్షేత్రముల వర్ణనలు వివరింపబడినవి. 14) స్కందపురాణం: స్కందునిచే చెప్పబడినది. కుమారస్వామిని స్కందుడని కూడా అంటారు. శ్లోకములు ఎనుబది ఒక్క వేయి. ఇందులో శివచరిత్ర వర్ణనలు, స్కందుని మహత్యం, ప్రదోష స్తోత్రములు, ఖండములు: కాశీఖండం, కేదారఖండం, రేవా ఖండం,(సత్యానారాయణ వ్రతం కలదు), వైష్ణవ ఖండం, ఉత్కల ఖండం, కుమారికా ఖండం, బ్రహ్మఖండం, బ్రహ్మోత్తరఖండం, అవంతికఖండం, క్షేత్రములు: వెంకటాచల క్షేత్రం, జగన్నాథక్షేత్రం, అరుణాచలక్షేత్రం, రామేశ్వరక్షేత్రం, గోకర్ణక్షేత్రం కలవు. ప్రదోషపూజ మహాకాల మహత్యం మొదలైనవి. 15) లింగపురాణం: శివుని ఉపదేశములు కలవు. శ్లోకములు పదకొండువేలు, ఇందులో శివమహిమలు, దైవారాధనలు, వ్రతములు. శాస్త్రములు ఖగోళశాస్త్రము, జ్యోతిష్యం, భూగోళశాస్త్రములు వివరించబడినవి. 16) గరుడపురాణం: శ్రీమహావిష్ణువు గరుక్మంతునకు చెప్పడం జరిగింది. శ్లోకములు పంతొమ్మిదివేలు. ఇందులో మహావిష్ణు ఉపాసన, గరుక్మంతుని ఆవిర్భావం, జనన, మరణములు, సర్గం, నరకం ప్రయాణం మొదలగునవి వివరించబడినవి. 17)కూర్మపురా ణం: కూర్మావతార విష్ణువుచే చెప్పబడింది. శ్లోకములు పదిహేడువేలు, ఇందులో వరాహనరసింహ్మ అవతారములు, లింగరూప శివారాధన, ఖగోళం, భూగోళం, వారణాసి క్షేత్రం, ప్రయాగక్షేత్రం వర్ణనలు వివరించబడినవి. శ్లోకములు పదునాల్గువేలు, ఇందులో చరిత్రలు: కార్తికేయచరిత్ర, యయాతిచరిత్ర, సావిత్రి చరిత్ర, ధర్మం: ధర్మాచరణములు వాటిని అనుసరించే విధములు. పుణ్యక్షేత్రములు: ప్రయాగమహ్యాతం, వారణాసి మహత్యం వివరింపబడినవి. 18)పద్మపురాణం: శ్రీమన్నారాయణుని నాభి కమలం నుండి మొదలుకొని జీవుల జననం వరకు వ్రాయబడినది ఈ పురాణం. శ్లోకములు: ఎనబై అయిదువేలు. ఇందులో జీవుల పుట్టుక ఆరంభంలో జరిగిన విశేషాలు, మధుకైటభవధ, బ్రహ్మ ప్రాణులకు జీవం పోయటం, గీతాసారం, గీతాపఠన మహత్యం, గంగా మహత్యం, పద్మగంధి దివ్యగాథ, గాయత్రీ చరితం, రావిచెట్టు మహిమ, విభూతి మహిమ, పూజా విధులు, పూజావిధానాలు మొదలైనవి. ఇవి కాక శివపురాణం, మాఘపురాణం, కార్తీక పురాణం ఉన్నాయి. మన గ్రంథాలు, సాహిత్యం, అందరికీ పరిచయం కావాలి.

సూర్య

శుక్రవారం | 17 మే 2024

# ప్రజాస్వామ్యం అపహాస్యం

- ఓటర్లను డబ్బుతో ప్రభావితం చేశారు
- ఎన్నికల తీరు మారాలి
- ఏపీ పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజనాథ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు అధికారం కోసం డబ్బును వరదలా పారించాయని, డబ్బుతో ఓటర్లను ప్రభావితం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని ఏపీ పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావుతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. కేంద్రంలో రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో షర్మిలమ్మ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎప్పుడు లేని విధంగా ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని సమస్యాత్మకమైన కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన



సమావేశంలో మాట్లాడుతున్న సాకే శైలజనాథ్

ఎలక్షన్ కమిషన్ చేసిన కృషిని అభినందించారు. పోలీసు శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాయిలాలతో అధికారాన్ని దక్కించుకోవడానికి ఇరు పార్టీలు పోటీ పడ్డాయన్నారు. డబ్బు పంచే అభ్యర్థులపై, రాజకీయ పార్టీలపై ఎలక్షన్ కమిషన్ గట్టి నిఘా పెంచాలన్నారు. టీడీపీ, వైసీపీలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాయని, ఈ రెండు పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు ఉండవల్లి వెంకటన్న, రామాంజనేయులు, కాశీంవలి, రమేష్‌యాదవ్, నవీన్‌కిషోర్, క్రాంతినాయుడు, లక్ష్మినారాయణ, అనంతరత్నం, బతుకన్న, సత్యనారాయణగుప్త, వినోద్‌కుమార్, లాజరస్, మారుతిరావు, షేక్‌ఖాజాహుసేన్, షేక్ ఖాద్రిపాష, శ్రీనివాసరెడ్డి, లలిత, శశిధర్, వెంకటస్వామి, శేషయ్య, వెంకటలక్ష్మి, హైమావతి, సాయిభార్గవి పాల్గొన్నారు.

# ఎవరి ధీమా... వారిదే..!

- ★ బుట్టా, బివిలకు గెలుపుపై ఆశలు
- ★ జగనన్న అందించిన సంక్షేమం పట్టం కడుతుందని బుట్టా
- ★ చంద్రన్న సూపర్ సిక్స్ గట్టెక్కించి పెడుతుందని బివి
- ★ మహిళలు ఎవరివైపు ఉంటే వారిదే విజయం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 13వ తేదిన ఈవిఎంలలో 81 శాతం ఓట్లు వేసిన చేనేతపురి ఎమ్మిగనూరు నియోజకవర్గం తమకే పట్టం కట్టిందని అభ్యర్థులు ఎవరి ధీమాలో వారున్నారు.. ఇక్కడి ప్రదానంగా బుట్టా రేణుక, బివి జయనాగేశ్వరరెడ్డి గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. 2019 నుండి 2024 వరకు జగనన్న అందించిన సంక్షేమం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి అందించలేదని ప్రజల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం తన గెలుపుకు కారణం అవుతుందని బుట్టా నమ్మకంగా ఉంది.. బివి మోహన్‌రెడ్డి మార్క్ రాజకీయం తో పాటు చంద్రన్న అందించే సూపర్ సిక్స్ పథకాలే శ్రీరామరక్షగా నలుస్తాయన్నది బివిలో ఆత్మవిశ్వాసం పెంచుతుంది.. ఈ ఎన్నికల్లో అదికంగా ఓటు హక్కను వినియోగించుకున్న మహిళామణుల ఓట్లు గెలుపు, ఓటములను నిర్ధారణ చెయ్యనున్నాయి.. ఎన్నడూ లేని విదంగా పట్టణ ఓటర్లు క్యూలైన్లో నిలుచుని ఓటు వెయ్యడం వెనుక జగనన్న అందించిన నవరత్నాలు కారణంగా కనిపిస్తుందా.. లేక చంద్రన్న సూపర్ సిక్స్‌కు ఆకర్షనీయులు ఆయ్యారా అన్నది పక్కన పెడితే వైకాపా అభ్యర్థి


బుట్టా


బివి

గెలుపుకు మళ్లీ 2024 ఎన్నికల మ్యానిఫెస్టో కూడా సంక్షేమానికి పెద్దపీట వెయ్యడం, గత ఎన్నకల్లో ప్రజలకు చెప్పినవి చెయ్యడం జగనన్నతోనే సాద్యం అని ప్రజల్లో ఉన్న నమ్మకంతో చేనేతలు తనను అక్కన చేర్చుకొన్నారనే ధీమా, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు కూడా తన వెంట ఉన్నారనే ది బుట్టా విశ్వసిస్తున్నట్లు తెలుస్తుంది.. అంతే కాక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉన్న నేపద్యంలో చేనేతపురి ఎమ్మిగనూరులో వైకాపా జెండా మరో మారు ఎగెరెయ్యడం ఖాయం అంటోంది బుట్టా రేణుకమ్మ.. ఇక కూటమి నేతలు ఎమ్మిగనూరులో బివితో జతకట్టక పోయినా తాను ప్రజలకు మేలు చెయ్యగలను అనే నమ్మకం, చంద్రబాబు మహిళా సంక్షేమం కోసం వదిలిన సూపర్‌సిక్స్ పథకాలకు ఆకర్షితులు అయ్యారని , అభివృద్ధి, సంక్షేమం అనే రెండుకళ్ల సిద్ధాంతం ఉన్న తెలుగుదేశం భావనకు ఓటరు తన వెంట నిలిచిన నేపద్యంలో ఎమ్మిగనూరు అడ్డా బివి గడ్డ అనే నానుడి నిలుస్తుందనే ఆశల్లో బివి ఉన్నారు. ఎమ్మిగనూరు ఓటర్లు ఆశీర్వాదంలో శాసనసభకు తొలిసారి అడుగు పెట్టాలనే ద్యేయంతో బుట్టా రేణుక ఉండగా .. తనూ చంద్రబాబు న్యాయకత్వంలో రెండో సారి అసెంబ్లీ మెట్లు తాకాలని బివి ఉవిళ్లూరుతున్నారు.. అయితే వీరి భవిష్యత్తు ఆశలకు జూన్ 4వ తేదిన వెలుబడే ఎన్నికల పలితాలు ఎవరి ధీమాను వారికి బయటపెట్టనున్నాయి..

## 19న బండలాగుడు పోటీలు

**ఓర్వకల్లు, మెజర్‌న్యూస్ :** మండలంలోని మీది వేముల గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల ఉత్సవం సందర్భంగా ఈనెల 19న పాల పల్ల ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు 19వ తేదీ ఉదయం ఏడు గంటల లోపు 500 రూపాయలు ప్రవేశరుసుము చెల్లించాలని అన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 50,000 రెండో బహుమతి 40000 మూడో బహుమతి 30,000 నాలుగో బహుమతి 20000 ఐదో బహుమతి 15000 ఆరో బహుమతి 10000 అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9703443738,9701726001, 9 4 9 4 556362 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



### శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన

# శ్రీ జ్వాలా నరసింహుడు

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వైశాఖమాస నరసింహ జయంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఉత్సవ మూర్తి శ్రీ జ్వాల నరసింహ స్వామి శేష వాహనంపై కొలువు దీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందంతో కలిసి శ్రీ జ్వాల నరసింహస్వామి నీ హంస వాహనంపై కొలువుంచి ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం పూజలు నిర్వహించి మన వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులు శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేదమంత్రాల మధ్య అభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ జ్వాల నరసింహ స్వామిని చంద్రప్రభ వాహనంపై ఆసీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టమైంది

- నంద్యాల నుండి వచ్చిన కొత్త వ్యక్తులతో అరాచకాలు సృష్టించేందుకు ప్రయత్నం
- ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఎండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పెద్ద సంఖ్యలో వచ్చి ఓటింగ్ శాతాన్ని పెంచారని మార్పు కోరుకుంటున్నారని ఓటింగ్ తోనే రుజువైందని ఓటు వేసిన ఓటరు దేవుళ్లకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా పాలనలో బిక్కుబిక్కుమంటూ భయభ్రాంతుల తో ఉన్న ప్రజలు తాము పడిన కష్టాలు నష్టాలను ఓటు రూపంలో సమాధానం చెప్పారన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో ఓటింగ్ శాతం పెరిగిందని అధిక ఓటింగ్ తో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు. గత ఎన్నికల్లో జరిగిన ఘటనల దృష్ట్యా ఈ ఈసారి ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పోలీసు అధికారులకు ప్రతిపక్షంగా ఉన్న మేము పూర్తిస్థాయిలో సహకరించామన్నారు. ఓటరుకు ప్రశాంత వాతావరణం కల్పించాలని ఓటరుకు ప్రశాంత వాతావరణం కల్పించాలని మేము నిర్ణయించుకున్నామని కానీ రుద్రవరంలో వైకాపా వాళ్లే గొడవలు సృష్టించాలని ఆమె ఆరోపించారు. పోలింగ్ శాతం తక్కువ కావాలనే పథకం ప్రకారమే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

వారు ఘర్షణలకు పాల్పడ్డారు అన్నారు. గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు అందరూ రుద్రవరంలోనే ఉండడం జరిగిందన్నారు. మేము బౌన్సర్లను వేరే రాష్ట్రం నుండి తెచ్చామని గంగుల ప్రభాకర్ రెడ్డి ఆరోపణ చేశారని వారు ఎన్నికల రోజున మాతోపాటు తిరిగినట్లు మీరు నిరూపించగలరా అని ఆమె ప్రశ్నించారు. ఆళ్లగడ్డలో నా దగ్గర పనిచేసే వ్యక్తిపై నంద్యాల కాంట్రాక్టు మర్డర్లు చేసేవారు దాడి చేశారని, వాళ్లు ఆళ్లగడ్డకు ఎలా వస్తారని ఆమె ఆరోపించారు. నంద్యా ల కానిస్టేబుల్ మర్డర్ కేసులో ఉన్నవారు ఇక్కడకు ఎలా వస్తారన్నారు. కొత్త వ్యక్తులను డబ్బ్యా కొత్త పల్లిలో గంగుల(భూమా) కిషోర్ రెడ్డి ఏజెంట్ గా కూర్చోబెట్టేందుకు ఎలా ప్రయత్నించారన్నారు. చట్టం తన పని తాను చేసుకు పోతుందని మేము చాలా ప్రశాంతంగా ఉన్నామన్నారు. పోలీసులకు మేము కేసు కూడా వద్దన్నామని, ఎస్పీ సూచన మేరకే ఫిర్యాదు చేశామన్నారు. వారు న్యాయం చేస్తారని తాము అనుకుంటున్నామని, చేయకపోతే మా సమయం వచ్చినప్పుడు సమాధానం చెబుతామన్నారు. నంద్యాల నుండి కొత్తగా వచ్చిన వారితో ఆళ్లగడ్డలో అరాచకాలు సృష్టించే ప్రయత్నం చేశారని ఆమె ఆరోపించారు. నా వెంట ఉన్న అనుచరులందరికీ ఆళ్లగడ్డలో ఓటు ఉందన్నారు. కిషోర్ వెంట కాంట్రాక్టు మర్డర్ చేసేవాళ్లు ఎలా తిరుగుతారని తాము కూడా ఆధారాలతో ఫిర్యాదు చేశామన్నారు. ఆళ్లగడ్డ ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని తాము ఎన్నటికీ ప్రోత్సహించమని అలా చేసే వారిని తాము అరికడతామన్నారు. పెద్ద ఎత్తున మహిళలు వృద్ధులు యువత ఓటింగ్లో పాల్గొన్నారని వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చిన తాము స్వాగతిస్తామనిఅఖిలప్రియ స్పష్టం చేశారు.